అనుమానాస్పద స్థితిలో నెమళ్లు మృతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న వ్యవసాయ పొలాలలో బుధవారం దాదాపు 20కి పైగా నెమళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానిక రైతు దాసరి అనిల్ కుమార్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ రాముడు ఘటనా స్థలానికి చేరుకుని నెమళ్లు చనిపోయిన చుట్టుపక్క ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మృతి చెందిన నెమళ్లను ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ విజయ సారధి మాట్లాడుతూ పోస్టుమార్టం నిర్వహించి శాంపిల్స్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల కారణాలు తెలుస్తాయని అన్నారు.

మెలిగిరిపేట్‌లో ఉల్లి పంట పరిశీలన



నవ తెలంగాణ -సదాశివపేట

అకాల వర్షాలతో దెబ్బతిన్న ఉల్లి పంట పొలాలను పరిశీలించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ వినతి మేరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు మండలంలోని మెలిగిరిపేట గ్రామంలో ఉల్లి రైతుల వివరాలు సేకరించారు. దాదాపు 80 మంది రైతుల పొలాలను పరిశీలించారు. అసిస్టెంట్ హార్టికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్, శైలజ, కీర్తన, ఏ ఈ ఓ ఆంజనేయులు, మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, సర్పంచ్ మంజుల హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజ్, ఉపసర్పంచ్ రమేష్, రమేష్, రైతు సంఘం నాయకులు అశోక్, శివారెడ్డి, శ్రీనివాస్, మొగులయ్య రైతులు వీరారెడ్డి, రత్నయ్య, రామయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరమ్మ, హనుమయ్య, పెంటయ్య, మహేందర్, మహమ్మద్, ఇమ్రాన్, జగన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 4 మే 2023







తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

- రాలిన వడ్లకు ఎకరాకు రూ.10 వేల సాయం
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- పత్తి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం పరిశీలన
- అధైర్యపడొద్దని రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట

అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన వరిపంట తడిసిందని, రాలిన వడ్లకు ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామని, రైతన్నలు ఎలాంటి ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని గింజ కూడా మిగలకుండా సేకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డులో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మామూలు వరిధాన్యానికి చెల్లించిన ధరనే తడిసిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు భరోసానిచ్చారు. వ్యవసాయాన్ని కాపాడుతూ రైతుల కష్టాల్లో భాగస్వామ్యం పంచుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాళ్లవాన కొట్టి గిట్ల మా ధాన్యం కారబ్ అయ్యిందని మంత్రికి అక్కడి మహిళా రైతులు గోడు వెలిబుచ్చారు. మీ బాధ తెలుసుకుని మీరు ఆందోళన చెందకుండా అధైర్యపడొద్దని చెప్పేందుకు మీ వద్దకు వచ్చానని, ప్రభుత్వం సీఎం కేసీఆర్ మీకు అండగా ఉంటారని మహిళా రైతులను భరోసానిచ్చారు. గతానికి భిన్నంగా వానలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయని, భవిష్యత్తులో యాసంగి వరి కోతలు మార్చి నెలలోపే జరిగే విధంగా ఎలాంటి విధానాలను అవలంబించాలో అధ్యయనం చేసి, ఆ దిశగా రైతాంగాన్ని చైతన్యం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రద్దీకి అణుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులు

పెరుగుతున్న అవసరాలు, ప్రజా సౌకర్యార్థం ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరవేయడంతో పాటు రద్దీకి అణుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. షోలాపూర్ వెళ్లే ప్రయాణీకులు సౌకర్యవంతమైన, తక్కువ సమయంలో గమ్యస్థానం చేరుకునే బస్సులో ప్రయాణించి ప్రయాణ అనుభూతిని పొందాలని అన్నారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సిద్దిపేట నుంచి షోలాపూర్ వరకు మూడు నూతన డీలక్స్ సర్వీసు బస్సులను బుధవారం ఉదయం జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సిద్దిపేట డిపో ఆర్టీసీ బస్సులను ఆదరిస్తూ డిపో ఆదాయాన్ని, దాని ద్వారా ఆర్టీసీ సంస్థ ఆదాయం పెరగడానికి సహకరిస్తున్న ప్రయాణీకులకు కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేట నుంచి 5 డీలక్స్ బస్సులు వచ్చే వార పది రోజుల్లో ప్రారంభిస్తామని, సిద్దిపేట నుంచి ఐదు డీలక్స్ బస్సులు హైదరాబాదు, సికింద్రాబాద్, సిద్దిపేట మీదుగా నడపనున్నట్లు, రాబోయే రోజుల్లో గొందియాకు డీలక్స్ బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఆర్టీసీ ఆర్ఎం సుదర్శన్, సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, నాయకం లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రూపాయి ఖర్చు లేకుండా డబుల్ ఇల్లు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రూపాయి ఖర్చు లేకుండా డబుల్ ఇల్లు మీ సొంతం అయిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తిన మీ రుణం తీర్చుకోలేను సిద్దిపేట నియోజకవర్గ ప్రజల కోసం ఎంతైనా కష్టపడతానని అన్నారు. కాళేశ్వరం వచ్చుట్ల తెలంగాణ వచ్చుట్ల ఎన్నో మంచి పనులు జరిగినయ్. తెలంగాణ సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెట్టి మన గౌరవాన్ని మన ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారు. దేశమే అబ్బుర పడే విధంగా అంబేద్కర్ పేరు పెట్టడం, హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం చాలా గర్వకారణమన్నారు. ఆడపిల్ల పెళ్లి పెట్టుకుంటే కళ్యాణ లక్ష్మి ఇస్తున్నాడు కేసీఆర్. బిడ్డ కాన్పుకు కేసీఆర్ కిట్ అందిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ, సర్పంచ్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి స్వప్న ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు బిక్షపతి వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం

- కలెక్టర్ ఆఫీస్ వద్ద వంటావార్పు
- వీవోఏల సమ్మెను సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద వీవోఏలు ధర్నా అనంతరం వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు, వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నగేష్ మాట్లాడుతూ వీవోఏలు 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా కనీస వేతనం సౌకర్యాలు ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పరిష్కారం కాలేదని తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు చేయాల్సి వస్తోందన్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించే వరకు ఈ పోరాటం ఆగదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. వీవోఏలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 17 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న వీవోఏలు ప్రభుత్వ సమావేశాలు, సభలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే దాంట్లో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి ఎందుకు కనీస వేతనం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రూ.3,900 చెల్లిస్తుంటే ఎలా జీవిస్తారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిత వివో ఎలా జిల్లా నాయకులు ముస్తఫా, మల్లయ్య, అనిత, మంజుల, సంతోష, లక్ష్మారెడ్డి, అంజయ్య కవిత, కాజా, సిరాజ్, వీరేశం, ప్రవీణ్, సుధాకర్, 27 మండలాల వీవోఏలు పాల్గొన్నారు.



'సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పంచాయతీరాజ్ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్‌రావును ఊర్లల్లో తిరగనియ్యం. పెరిగే ధరలతో మాకిచ్చే రూ.3,900 జీతంతో బతికేదెట్లా? మహిళలకు రుణాలివ్వడం, కట్టించడం, ప్రభుత్వ సభలకు జనాలకు తోలుకపోవడం, పథకాలకు ప్రచారం చేయడం, ధాన్యం కొనుగోలు చేయడం వంటి అనేక పనులు చేస్తున్నం. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాడతం' ఇదీ..! ఐకేపీ వీవోఏల ఆవేదన.





ఎర్రబెల్లిని తిరగనివ్వం

- ప్రజలు.. ప్రభుత్వం కోసం కష్టపడుతున్నం
- సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించండి
- కనీస వేతనాల్వికపోతే బతికేదెట్లా?
- 17 రోజులుగా వీవోఏల ఆందోళనలు
- కలెక్టరేట్ల ఎదుట వంటావార్పు
- రుణాల రికవరీ, ధాన్యం కొనుగోళ్లపై ప్రభావం
- ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం: సీఐటీయూ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని ఇందిరా క్రాంతి పథంలో పని చేస్తున్న ఏపీఎంలు, సీసీలను ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించింది. ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నందుకు ప్రభుత్వం వాళ్లను ఉద్యోగులుగా గుర్తించడం మంచి నిర్ణయమే. అయితే అదే ఐకేపీ కింద క్షేత్ర స్థాయిలో వివిధ రూపాల్లో సేవలందిస్తున్న వీవోఏలను మాత్రం పక్కన పెట్టింది. ఒకే విభాగంలో పని చేస్తున్న వాళ్లను ఒకే తీరుగ చూడకుండా ప్రభుత్వం ఐకేపీ వీవోఏల పట్ల వివక్ష చూపింది. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల మంది, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1500 మంది వీవోఏలున్నారు. ఐకేపీ ఏర్పడినప్పటి నుంచి పని చేస్తున్నారు. కొద్దిపాటి జీతమిచ్చినా పని చేస్తున్నారు. ప్రభుత్వ పాలనలో ఐకేపీ వీవోఏలు కీలకంగా పని చేస్తున్నారు. మహిళా సంఘాల ఏర్పాటు, రుణాలిప్పించడం, తిరిగి చెల్లించడం, పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రచారం చేయడం, మంత్రుల సభలకు జనాల్ని తీసుకెళ్లడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నడపడం వంటి కీలక పనుల్లో వీవోఏలున్నారు. వీరంతా ఎప్పటి నుంచో సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని పోరాడుతున్నారు. సీఎం కేసీఆర్ ఐకేపీ వీవోఏలకు రూ.10 వేల జీతమిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదు. జీతం పెంచలేదు. ఉద్యోగులుగా గుర్తించలేదు. దీంతో వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగారు.

17 రోజులుగా సమ్మె పోరాటం

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలివ్వాలని, రూ.10 లక్షల బీమా సదుపాయం కల్పించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్‌తో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు ఆందోళన బాటపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో వందలాది మండల కేంద్రాల్లో నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ఆందోళనలు చేపట్టారు. వీవోఏ లు 17 రోజులుగా ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభు త్వం పట్టించుకోవడంలేదు. కనీసం చర్చలకు కూడా పిలవడంలేదు. దీంతో బుధవారం సంగారెడ్డి, సిద్దిపే ట, మెదక్ జిల్లాలో కలెక్టరేట్ల ఎదుట వాటావార్పు నిర్వహించారు. కలెక్టరేట్ల వద్ద టెంటేసుకుని బైటా యించారు. అక్కడే వంటలు చేశారు. అక్కడే భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు తమ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మంత్రిని తిరనీయబో మంటూ హెచ్చరించారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. ఇప్పటికే 17 రోజులుగా సమ్మె చేశారు. మండల కేంద్రాల్లో ఆందోళనలు చేసినా స్పందించలేదు. జిల్లా కలెక్టరేట్ల వద్ద బైటాయించి వంటావార్పు చేశాం. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఇతర పక్షాల మద్దతు కూడగడతాం. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న శాంతియుత సమ్మె పోరాటం మరింత ఉధృతం చేస్తాం. సంబంధిత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇతర మంత్రుల పర్యటనలను అడ్డుకునేందుకైనా సిద్ధం.

- బి.మల్లేశం, జి.సాయిలు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



వీఓఎల సమస్యల్ని పరిష్కరించాలని 17 రోజులుగా సమ్మె పోరాటం చేపట్టాం. మార్చిలోనూ ఆందోళనలు చేశాం. అయినా ప్రభుత్వం మా గురించి ఆలోచించట్లేదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో మా పోరాటం కొనసాగుతుంది. ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలి. 10 ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరుగుతుంది. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

- ఎం.నగేష్, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మేడే వారోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు







నవతెలంగాణ-సంగారెడ్డి

మేడే వారోత్సవాల భాగంగా సంగారెడ్డి పట్టణంలోని గణేష్ నగర్ శ్రద్ధ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద బుధవారం మహిళా కార్మికులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్మికుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలుకి తీయడం కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మేడే అమరుల స్పూర్తిని నింపేందుకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలను నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, సురేష్ తెలిపారు. రోజూ ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిప్టసారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, సిఐటియు నాయకులు బాబురావు, ప్రసన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -జహీరాబాద్

వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే రాజ్యాంగానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. బుధవారం జహీరాబాద్‌లో ప్రజా చైతన్య ముగింపు యాత్ర సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోడీ పాలనలో నిత్యవసర ధరలు చుక్కలనంటుతున్నాయన్నారు. గతంలో రూ.410 ఉన్న సిలిండర్ ధర.. నేడు 1200కు పెరిగిందన్నారు. రూ.50 నుంచి 45 ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలు రూ.100 పైకి వెళ్లడంతో.. సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతున్నదన్నారు. మోపుతున్నారని అన్నారు. బీజేపీ మాజీ ప్రధాని వాజ్‌పేయికి, మోడీకి చాలా వ్యత్యాసం ఉన్నదన్నారు. మోడీ కేబినేట్‌లో ఉన్న సగం మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అత్యధికంగా హెూం శాఖ మంత్రి అమీషాపైనే ఉన్నాయన్నారు. అలాంటి వారే దేశ రాజకీయంలో కీలకంగా వ్యవహరిస్తే.. దేశ పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే తెలుస్తున్నదన్నారు. దేశంలోని న్యాయవ్యవస్థ కూడా ప్రమాదంలో పడిందని.. అన్నింటినీ ఈ ప్రభుత్వం మేనేజ్ చేయగలుగుతుందని విమర్శించారు. జీఎస్టీతో లక్ష 84 కోట్ల రూపాయలు సాధించామని చెప్పుకుంటున్న బీజేపీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. సామాన్య ప్రజలు వేసుకునే చెప్పులపై నాడు 5 శాతం ఉన్న జీఎస్టీని 15 శాతానికి పెంచడంతో ప్రజలపై ఎంత భారం పడుతుందో ఇట్టే తెలుస్తుందన్నారు. మోడీకి 30 మంది దత్తపుత్రులున్నారని.. అందులో 29 మంది భారతదేశంలో ఎగ్గొట్టి విదేశాల్లో ఉండగా ఒకరు మాత్రమే భారత దేశంలో ఉన్నారన్నారు. కార్పొరేట్ వారికి 33 శాతం ఉన్నటువంటి జీఎస్టీని 27 శాతానికి తగ్గించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు జీవీకే ఎయిర్పోర్టును అదానికి అప్పగించి ఉన్న బాకీ కి రాయితీ ఇవ్వడం దుర్మార్గమన్నారు. 60 వేల కోట్ల కుంభకోణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెయిల్‌పై దీర్ఘకాలంగా ఉంటున్నారంటే.. ఆయనకు మోడీ ప్రోద్బలం ఉన్నందువలనే అది సాధ్యమవుతున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన అసెంబ్లీ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమే కానీ ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆ భవన ప్రారంభోత్సవానికి వివిధ పార్టీల ప్రజాప్రతినిధులను రాజకీయ నాయకులను పిలువకపోవడం సరికాదన్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు నరసింహ మాట్లాడుతూ.. బీజేపీ, ఎంఐఎం రెండు ఒకటేనని.. దేశంలోనే వివిధ శక్తులపై, వివిధ పార్టీల నాయకులపై, బీజేపీ వ్యతిరేకులపై జరుగుతున్న ఈడి దాడులు.. ఎంఐఎంపై జరగడం లేదంటే ఇది లోపాయిక ఒప్పందమేనన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ.. మోడీ హటావో దేశ్ కి బచావో నినాదంతో గడపగడపకు తమ పార్టీ వెళ్తున్నదన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు నర్సింలు అధ్యక్షత వహించగా.. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనతో రాజ్యాంగానికి ముప్పు



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ- కొండాపూర్

అకాల వర్షాలతో సంగారెడ్డి జిల్లాలో నష్టపోయిన వరి రైతులకు ఎకరానికి రూ.40 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మల్కాపూర్ చౌరస్తా కిష్టయ్య గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిట్టుబాటు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట భారీగా దెబ్బతిన్నదన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రెహమాన్, ఎం తాజుద్దీన్ ముస్తఫా, ఎం రమేష్, సిఎస్ శంకరప్ప, పోచయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద, లక్ష్మీ అనసూయ, పూలమ్మ, బాలమణి, బుజ్జమ్మ, బిపాషా తసతదితరులు పాల్గొన్నారు.



పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించండి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

'మోసపూరిత హామీలు ఇచ్చి అబద్దపు మాటలు చెప్పిన బీజేపీని తరిమికొట్టాలి. పని చేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించండి' అని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో గులాబీ జెండాను ఎగరవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రెండవ వార్డ్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ 3 వ వార్డుకు చెందిన ఎండి జహంగీర్,3 వ వార్డు బిజెపి ప్రధాన కార్యదర్శి చెరుకు రాకేష్, గంభీర్ పూర్ రాజు,కొండే గోపాల్ రెడ్డి, బొట్ల మల్లయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, డప్పు శ్రీనివాస్, సత్తు మహేందర్ రెడ్డి, చెరుకు సుధాకర్, కంకణాల లక్ష్మీ, మంజుల, ఎళ్లవ్వతో పాటు సుమారు 100 మంది బీజేపీ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఎంపీ ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి, అబద్ధపు మాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మోసం చేశాడని, వచ్చే ఎన్నికల్లో బిజెపిని తరిమికొట్టాలని ఎమ్మెల్యే రఘునందన్ రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పనిచేస్తున్న కెసిఆర్ సర్కారు సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య,జడ్పిటిసి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రొట్టే రాజమౌళి,బిఆర్ఎస్ నాయకులు చెరుకు దేవరాజ్,ఎండి షాదుల్లా, పలువురు పాల్గొన్నారు.

వంటేరు దారి ఎటు?

- పార్లమెంట్‌కా.. అసెంబ్లీకా..

- సీఎం కేసీఆర్ నిర్ణయంపైనే కోటి ఆశలు


నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దారి ఎటు అని కార్యకర్తలు, నాయకులు నిత్యం చర్చించుకుంటున్నారు. గజ్వేల్ అసెంబ్లీ నుండి రెండుసార్లు శాసనసభకు పోటీ చేసి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. మూడోసారి కూడా గజ్వేల్ నుండే పోటీ చేయాలని ముఖ్య నాయకులతో పాటు క్షేత్రస్థాయి కార్యకర్తలు, నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. నాయకుల మదిలో ఏమున్నా పదిమందిలో కూర్చున్నపుడు చప్పట్లు కొట్టాల్సిందే. ఆ పరిస్థితి నియోజకవర్గంలో గజ్వేల్ అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న వారికి తప్పడం లేదు. గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి టికెట్ ఆశిస్తున్న సంఖ్య ఐదుగురు నాయకుల వరకు ఉంటుంది. ఇందులో ముఖ్యమైన నేత తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఒకరు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం ఎలా ఉంటుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి పోటీ చేస్తారని మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు చేసిన ఇంటర్వ్యూలో కుండలు బద్దలు కొట్టినట్టు చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి వచ్చే అవకాశం లేదు. 2023లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే.. 2024లో పార్లమెంటు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. టికెట్ ఆశిస్తున్న ప్రతాప్ రెడ్డి కి 2023 ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం కేటాయిస్తారా? ఆ తర్వాత వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం కేటాయిస్తారా? అనేది జోరుగా చర్చ సాగుతోంది. 2024లో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ మరో స్థానం నుండి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తే గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యే అవకాశం ఉంది. మొదటగా గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఆ తర్వాత ముఖ్యమంత్రి మార్పు జరిగి కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తే, ఏదో ఒక స్థానం ఖాళీ చేయాల్సి ఉంటుంది. పార్లమెంటుకు పోటీ చేస్తే పార్లమెంటు సభ్యులుగా ఉంటే, మొదటగా పోటీ చేసిన గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యే అవకాశం ఉంది. ఎమ్మెల్యే గానే ఉండి పార్లమెంటుకు ఒంటెరు ప్రతాపరెడ్డిని పోటీ చేయించాలనే చర్చ రావచ్చు. గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఉపఎన్నికలు వస్తే వంటేరుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.



వరుసగా పోటీ చేసి..

2009, 2014, 2018లో వరుసగా ప్రతాప్ రెడ్డి టిడిపి, కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓటమి చెందారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిపై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ప్రతాప్ రెడ్డి చేరిపోయారు. 2018లో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు. 2019 జనవరిలో పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో ఒంటేరు ప్రతాప్ రెడ్డి టీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కొద్ది నెలల్లోనే తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఎమ్మెల్యే పదవి పైన దృష్టి పెట్టారు వంటేరు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం పైనే వంటేరు ప్రతాప్ రెడ్డి కోటి ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యేగా చూడాలని ఆయన నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని సీఎం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.



లౌకిక భారతదేశంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత

నవతెలంగాణ-జహీరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా భారతదేశంలోని మతాలు, కులాలన్నింటికీ సమాన హక్కులు ఉన్నాయని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక ఇస్లామిక్ సెంటర్‌లో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈద్ ముల్లాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్‌తో పాటు వివిధ మత గురువులు విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.



శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలో బుధవారం జరిగిన పలు శుభకార్యక్రమాల్లో మాజీ డిప్యూ సీఎం దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. మండలంలోని మేళాసంఘం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త అశోక్, హరితల వివాహ వేడుకలో పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాంరెడ్డి, యువత అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పదుమటి సంగన్న, గ్రామ యువ నాయకులు బ్యాగారి మల్లేశం,అంజయ్య, కోహిర్ శేఖర్ తదితరులు ఉన్నారు.





వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, బీఆర్ఎస్ న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, మాజీ మండల అధ్యక్షులు నారాయణ యాదవ్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్, సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయెల్ బాబీ, సత్యం ముదిరాజ్, తట్టు నారాయణ, శివ శంకర్, సంజీవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

సీఎం కేసీఆర్‌కు జి.వి.టి కృతజ్ఞతలు



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించడం పట్ల.. బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేషం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గీత వృత్తి మీద ఆధారపడిన కార్మికులకు రైతు బీమా తరహాలో రూ.5 లక్షల బీమా అందనుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.



అంత్యక్రియలకు నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన కంది లలిత తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. వారిది పేద కుటుంబం కావడంతో.. మృతురాలి అంత్యక్రియల కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బుధవారం అందించారు. సాయం అందించినందుకు జిన్నారం నీలం మధు ముదిరాజ్ యువసేన ప్రతినిధులు రాళ్లకత్వ వినోద్, బొమ్మల కుంట సామయ్య, రవి, యాదగిరి, బిక్షపతి, నవీన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని రాపర్తి, మీర్ఖాన్‌పెట్, అలీఖాన్ పల్లి మొదలుకుంటతాండా, ఇందిరానగర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ ఆత్మ చైర్మన్ రామ్‌సింగ్, జెడ్పీటీసీ నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. ఐకెపి, పిఏసిఎస్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోలు విషయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురవకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదన్నారు. ఏ గ్రేడ ధాన్యానికి క్వింటాకు రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర కల్పిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, ఎంపీపీ తనయులు జలంధర్, సర్పంచులు ఎం.శ్రావణ్ కుమార్, చాంది భాయ్, జెమినీ భాయ్, ఎంపిటిసి శ్యామల దేవయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్ యాకోబ్, ఉపసర్పంచ్ అంజయ్య, వార్డు మెంబర్ నాందేవ్, కురుమ అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి గ్రామానికి చెందిన బొడ్డు యాదగిరి, మంజుల దంపతుల కూతురు పెండ్లికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు, రాష్ట్ర యువజన నాయకుడు విక్రమ్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ దోమ డుగు శంకర్ చేతుల మీదుగా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు వార్డ్ సభ్యుడు ఫయాజ్ షరీఫ్, ఎస్ఎంసీ చైర్మెన్ భాస్కర్ చారి, సీనియర్ నాయకులు జైపాల్ ముదిరాజ్,యువజన నాయకులు నవతేజ్, వీరేశ్‌గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు .



జేపీఎస్‌ల వంటావార్పు.. రంగోలి

నవతెలంగాణ-జోగిపేట

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అందోల్ డివిజన్ స్థాయి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె బుధవారం 6వ రోజుకు చేరుకుంది. కాగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వంటావార్పు, రంగోలితో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహ గౌడ్, మనోజ్, మీన, శ్రీ హర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు, ప్రదీప్, లింగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుళ్లిపోతున్న ఉల్లి

- అకాల వర్షాలకు నీట మునిగి తీవ్ర నష్టం
- కన్నీరుపెడుతున్న రైతన్న
- ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నవతెలంగాణ-మునిపల్లి





ఉల్లిగడ్డలోని ఔషద గుణాలు..


సాధారణంగా ఉల్లిపాయ అంటే కూరల్లో వాడు కునేది అనే అభిప్రాయమే చాలామందిలో ఉంటుంది. కానీ ఉల్లిగడ్డలో చాలా ఔషధ విలువలు ఉన్నాయని పలువురు చెబుతుంటారు. ఉల్లిగడ్డలో అల్లిసిన్ అనే రసాయనం ఎక్కువగా ఉండడంతో.. ఇది క్రిమి సంహారణిగా, చక్కర వ్యాధి రాకుండా కాపాడుతుంది. అంతేకాకుండా ఉల్లిలో ఉండే ఘాటైన వాసన పిత్త వ్యాధులను తగ్గించి పొట్టను కాపాడుతుంది. పచ్చి ఉల్లిపాయను ఆహారంలో వాడితే గుండె సమస్యలకు ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో కొవ్వు పదార్థాలను తగ్గిస్తుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గి కడుపు ఉబ్బసాన్ని తగ్గిస్తుంది. ఇన్ని ఔషధ గుణాలు ఉన్నాయి కాబట్టే ఉల్లిని మన వంటకాల్లో విరివిగా వాడుతుంటారు.

వర్షాలకు కుళ్లిపోతున్న ఉల్లి..

మునిపల్లి మండల వ్యాప్తంగా సుమారు 20 ఎకరాల్లో ఉల్లి పంట సాగు అవుతున్నదని అంచనా. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ఉల్లి పంట మొత్తం నీట మునిగింది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో.. ఉల్లిగడ్డ మొత్తం కుళ్లిపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల పెట్టుబడి పెడితే.. మొత్తం నీటి పాలైందని వాపోతున్నారు. కాగా మిగిలిన కాసింత పంటను మార్కెట్‌లో విక్రయిద్దా మంటే ధర కూడా లేదని బాధపడుతున్నారు. కొన్ని రోజులు నిల్వ చేద్దామంటే.. కుళ్లిపోయే ప్రమాద మున్నదని భయపడుతున్నారు. దీంతో ఏం చేయాలో తోచక రైతన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. కాబట్టి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవ డంతోపాటు.. మిగిలిన ఉల్లిగడ్డకు మంచి ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉల్లి రైతులు కోరుతున్నారు.

భారతీయ వంటకాల్లో ఉల్లిగడ్డ లేకుండా వంట చేయడం అనేది చాలా అరుదు. ప్రతీ ఇంటిలో ఉల్లిగడ్డను విరివిగా వాడుతుంటారు. ఔషధ గుణాలు అధికంగా ఉండడంతో.. ప్రతీ వంటలో ఉల్లిగడ్డను వేస్తుంటారు. 'ఉల్లి చేసిన మేలు.. తల్లి కూడా చేయదు' అనే నానుడే ఇందుకు నిదర్శనం. అయితే ఈసారి ఉల్లిసాగు చేసిన రైతులకు మాత్రం తీవ్ర దు:ఖమే మిగిలింది. అకాల వర్షాలకు పంట మొత్తం నీట మునగడంతో.. ఉల్లిగడ్డ మొత్తం మురిగిపోతున్నది. దీంతో పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతన్న కంటనీరు పెట్టుకుంటున్నాడు.


ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలి



వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా ఉల్లి, వరి, జొన్న, టమాటా, క్యాలీఫ్లవర్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆరు నెలలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి.. నీటి పాలవడంతో రైతులు తీవ్ర దు:ఖంలో ఉన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. అంతేకాకుండా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

- డి.కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి

మిగిలిన పంటకూ ధరలేదు..



సుమారుగా రెండు ఎకరాల్లో ఉలిగడ్డ సాగు చేస్తున్నాను. అకాల వర్షాలకు పంట దెబ్బతిని రూ.50000 వరకు నష్టం వచ్చింది. దీనికి తోడు మిగిలిన కాసింత పంటను అమ్ముకుందా మంటే.. మార్కెట్లో ధర లేదు. పోనీ ఇంట్లోనే నిల్వ ఉంచుదా మంటే కుళ్లిపోతుందేమోనని భయంగా ఉంది. నష్టపోయిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఆదుకోవడంతోపాటు.. ఉన్న పంటకు మంచి ధర కల్పించాలి.

- కుప్పా గరం వీరిశెట్టి, రైతు

రూ.50 వేల నష్టం వచ్చింది..



మేళాసంఘం గ్రామానికి చెందిన నేను రెండు ఎకరాల్లో పంట సాగు చేశాను. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం పడడంతో.. పంట మొత్తం దెబ్బతిన్నది. దీంతో పంట పాడైపోయి సుమారుగా రూ.50,000 నష్టం వచ్చింది. ప్రభుత్వమే నన్ను ఆదుకోవాలి.

- మొగులయ్య, ఉల్లి రైతు



8 మంది యవకుల రక్తదానం..

నవతెలంగాణ-సదాశివపేట

హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఆపరేషన్ కోసం అత్యవసరంగా రక్తం అవసరం వచ్చింది. ఈ విషయం ఆత్మకూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్‌కు తెలియడంతో వారు వెంటనే స్పందించారు. ఆపరేషన్ కోసం గోంగులురి శ్రీకాంత్, తవ్మలి రవికుమార్, సింగూరి వేణు మాధవ్, కుమ్మరి కృపాకర్, మోగుడుంపల్లీ మల్లికార్జున్, సదాశివపేటకి చెందిన పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉప్పల ప్రవీణ్ కుమార్ అనే ఎనిమిది మంది యవకులు రక్తదానం చేశారు. కాగా వారిని గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు.



పెండ్లికి పుస్తెమెట్టెల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండంలోని నల్తూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొర్లకుంట గ్రామానికి చెందిన నక్కీర్తి నాగేష్ కూతురి వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పుస్తెమెట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు



సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

తమసమస్యలను పరిష్కరించాలని ఆరు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె బుధవారం ఉగ్రరూపం దాల్చింది సమ్మెకు సీనియర్ కార్మికులు కూడా మద్దతు పలకడంతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు జూనియర్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ప్రశాంత్, రాజు, రాణి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వాల ప్రోత్సాహం

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల ప్రోత్సాహం అందిస్తున్నాయని.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకో వాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం - తయారీ సంస్థల క్రమబద్ధీకరణ కింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీఎన్జీవో భవనంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయ న్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాన్ని మంజూరు చేస్తుందన్నారు. ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద తోడ్పాటును అందిస్తున్నాయని సూచించారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పరిశ్ర మలను విరివిగా ఏర్పాటు చేయాలని,దాంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా ప్రజల అవసరాలకు సరిపడా ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అందిస్తున్న తోడ్పాటు గురించిఔత్సాహికులకు వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకుల నుండి సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం పొందేందుకు కనీస అర్హతలు, విధివిధానాల గురించి తెలియజేశారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తంగా నిలిచే అధునాతన యంత్ర పరికరాల గురించి ఇట్టి ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ప్రశాంత్ కుమార్, డీఆర్‌డిఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, ఉమ్మడి మెదక్ జిల్లా ఆయా శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ గోపాల్ రెడ్డి, నాబార్డ్ ఏ జీఎం, ఆర్టిఓ నగేష్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కన్సల్టెంట్ శేఖర్ రెడ్డి, జిల్లా ప్రతినిధి మణికంఠ, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

- యువత సాంప్రదాయ క్రీడల్లో మక్కువ చూపించాలి
- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నేత రమేష్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



యువత సాంప్రదాయ క్రీడల పట్ల మక్కువ చూపాలని, పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలని బీజేపీ నాయకుడు ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. బొల్లారంలోని తూపల్లి గోవింద రెడ్డి, భాస్కర్‌రెడ్డిలకు చెందిన క్రీడా ప్రాంగణంలో బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా ఎడ్ల రమేష్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి. ఇరవై కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. వివిధ స్థాయిలలో జరిగిన ఈ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు, కాసాని కబడ్డి అకాడమీ జట్లు ఫైనల్ పోటీలో హెూరాహెూరీగా తలపడ్డాయి. చివరికి యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.20 వేల పారితోషికం అందించారు. అదేవిధంగా రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల పారితోషికం అందించారు. పోటీల్లో పాల్గొన్న జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలను బీజేపీ నాయకుడు ఎడ్ల రమేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకుడు తూపల్లి రవీందర్ రెడ్డి విజేతలకు నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తూపల్లి గోవింద రెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తూపల్లి మేఘనా రవీందర్ రెడ్డి, బొల్లారం బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు స్రవంతి రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

వివిధ శుభాకార్యాల్లో పాల్గొన్న టీపీసీసీ నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన వివిధ శుభాకార్యాల్లో పలువురు టీపీసీసీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జరిగిన గోని కన్న (శాంతినగర్)కుమారుని వివాహానికి, పట్టణంలోని పద్మశాలి భవన్‌లో జరిగిన జహీరాబాద్ మండలం ఆనెకుంట గ్రామం పి.జి.జగన్నాథం కుమార్తె వివాహానికి, బీదర్ పట్టణం (కర్ణాటక) సపన మల్టీప్లెక్స్‌లో జరిగిన న్యాల్ కల్ మండలం రాఘవాపూర్ గ్రామం శ్రీనివాస్ పాటిల్ కుమారుని వివాహానికి, ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో జరిగిన వెంకటేశం వివాహానికి ఝరాసంగం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ నాయకులు రవి స్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం, డీసీసీబీ మాజీ చైర్మెన్ యం.జైపాల్‌రెడ్డి, నాయకులు ముల్తానీ, సర్పంచ్‌లు పాండు నారంగారెడ్డి, నవాజ్ ండ్డి, రవికుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్,మాజీ సర్పంచ్ పెంటయ్య, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, ప్రవీణ్ రెడ్డి,బాల్ రాజ్,ప్రకాష్, దత్త్రు,నాగేష్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



బాధితుడికి ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా అతనికి ఆపరేషన్ కోసం లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరైంది. రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ బుధవారం బాధితుడికి ఈ ఎల్వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేదలకు కూడా మెరుగైన వైద్యం అందేలా.. సీఎం సహాయ నిధి, ఎల్వోసీ లను అందజేస్తున్నారన్నారు. అనంతరం బాధితుడి శ్రీనివాస్.. సాయినాథ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, రైతుబంధు అధ్యక్షులు పట్లోలు అమరేందర్ రెడ్డి, నిజాంపూర్ కోల్కూరు మాజీ సర్పంచ్లు కరుణాకర్, మాణిక్, రాజశేఖర్‌రెడ్డి, సత్యనాం ాయణ, నిజాంపూర్ గ్రామం అధ్యక్షులు రమేష్,పట్టణ యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్, గోపాల్ రెడ్డి, తదిత నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి..

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన ఎదుట గల జనరిక్ మెడికల్ స్టోర్ వద్ద మంగళవారం ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉండగా.. ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. మెడికల్ స్టోర్ వద్ద మంగళవారం రోజున 35 నుంచి 40 ఏండ్ల వయస్సున్న ఓ వ్యక్తి స్పృహ లేకుండా పడి ఉన్నాడు. అతడిని గమనించిన ప్రభుత్వ దవా ఖానా సెక్యూరిటీ ఇంచార్జీ జాన్.డి.శాంటిస్.. సెక్యూ రిటీ సిబ్బందితో కలిసి ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న అతడు బుధవారం మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియరాలేదని.. మృతుని ఒంటి పై నీలి రంగు, లేత ఆకుపచ్చ రంగు గల గీతల షర్టు, బ్రౌన్ కలర్ ప్యాంటు ఉన్నదని పోలీసులు తెలిపారు. చూడడానికి హిందూవు వలే ఉన్నాడని.. తల వెంట్రుకలు గడ్డం బాగా పెరిగా ఉన్నాయన్నారు. ఎత్తు 5.6", నలుపు రంగులో ఉన్నాడన్నారు. ఆచూకి తెలిసిన 08455-276333, 8712656718 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

మండంలోని కోల్కూర్, పెద్దాపూర్ గ్రామాల్లో రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్ రెడ్డి, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, చింత సాయినాథ్‌లు బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి.. రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.2060, బీ గ్రేడ్ వరికి రూ.2040 మద్దతు ధరను కల్పిస్తున్నదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎంపీపీ మాట్లాడుతూ.. రైతులు నష్టపోకుండా ఉండడానికి ప్రభుత్వమే ముందుకొచ్చి కొనుగోలు చేస్తున్నందుకు సదాశిపేట మండల రైతుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి మనోహర, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, కొలుకూరు సర్పంచ్ భూపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మెన్ సుధీర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఏవోఅనిత, మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

మాటలు వద్దు.. కార్మికుల కడుపు నింపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని గొప్పలు చెప్పడం కాదు.. నిజంగా వారి కడుపు నింపడానికి ఏమైనా చర్యలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి.. అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా కార్మికులకు రూ.1000 పెంచడం చాలా దారుణమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా.. నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని.. నిత్యం ఉదయాన్నే రోడ్లపైకి వచ్చి పనులు చేస్తున్న కార్మికుల పట్ల ఇలాంటి వివక్ష తగదన్నారు. అంతేకాకుండా మున్సిపల్ అధికారులు వేధింపులు కార్మికులను వేధిస్తు న్నారని ఆరోపించారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.



కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించ కుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని.. లేని యెడల సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, ఎల్లమ్మ, నర్సింలు, రాజు, అంజి, వేణు, రాములు, లక్ష్మీ, సంగీత, ఎల్లమ్మ రాము, కిరణ్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలోని చంద్రారెడ్డి గార్డెన్స్‌లో బుధవారం చేగుంట అధీకృత మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి చెల్లెలి పెళ్లి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పెళ్లి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఆకుల సుజాత మల్లేష్ గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్య నాయక్, ఎస్ఎంసి చైర్మన్ ఎండి బాఖర్, మైనారిటీ నాయకులు ఎండీ రబ్బానీ, వార్డ్ మెంబర్ ఎండి ఫరీద్, మాజీ టెలికాం బోర్డ్ మెంబర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రారంభించారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఇందులో కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినట్లు తెలిపారు. అక్కడ ఉండలేని పరిస్థితిలో ఉండి ఒంటరిగా ఉన్నవారికి ఆశ్రయం కల్పించాలని ఉద్దేశంతో ఉనట్లు తెలిపారు. మెదక్ పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని, అదేవిధంగా వీరికి కూడ వారి ప్రోత్సాహంతో భోజన వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-రేగోడు

మండల కేంద్రమైన రేగోడు పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బుధవారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేగోడు పోలీస్ స్టేషను రికార్డులను పరిశీలించారు. పోలీసుల పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ జార్జ్, శంకరంపేట ఎస్సై బాలరాజ్, రేగోడు ఏ ఎస్ ఐ మల్లయ్య , రేగోడు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాలాలయం నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలో శ్రీ రామాలయం పునర్నిర్మాణంలో భాగంగా రామాలయం బాలాలయ నిర్మాణానికి బుధవారం తెల్లవారు జామున రామాలయ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు పేట ఎంపీపీ జంగం శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. రామాలయం పునర్నిర్మాణం కోసం సీతారాముల వారికి నిత్య పూజలు చేయడానికి ఆగమ శాస్త్ర సలహాదారుల సూచనల మేరకు ఈ బాలాలయాన్ని నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బాలాలయంలో సీతారాముల విగ్రహాల నుంచి నిత్య పూజలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రంతో ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాగం శ్రీనివాస్ సిద్దేశ్వర్ దస్వంత్ అన్నార మురళి ఆలయ పూజారులు రామన్న పంతులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలి ఘనపూర్ మండలం కొచ్చేరువు గ్రామ పంచాయతీకి చెందిన ముడావత్ దేవుల నాయక్ - మేని కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నిజాంపేట్ జడ్పీటీసీ విజయ్‌లు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ, జడ్పీటీసీల తరపున కొచ్చేరువు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ తార బాయ్ జమ్లా నాయక్ వధువు తల్లిదండ్రులకు అందించారు. ఈ సహాయం పట్ల తండా వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ వివాహానికి బీ ఆర్ ఎస్ నాయకులు దేవిసింఘ్ నాయక్, గోపాల్ నాయక్, రమేష్ నాయక్ వార్డు మెంబర్లు అంబ్రియ నాయక్, గోపాల్ నాయక్, చందర్ నాయక్, మహేందర్, రవి యువ నాయకులు నరేందర్ నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రంలోని మెదక్ పట్టణంలోని ఐదవ వార్డులో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 80 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పరీక్షలు చేపట్టినట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్, ఆంజనేయులు, రాజలింగం, వంజర్ జయరాజ్, నాయకులు రాగి అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి



ఎంపీపీ మంజుల కాశీనాథ్

నవతెలంగాణ-కొల్చారం

ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కొల్చారం ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి దిగంబర్‌తోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంగారి సంతోష్ కుమార్‌తో కలిసి పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం అప్పాజీపల్లి గ్రామంలో నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. అలాగే ముదిరాజులు కలిసికట్టుగా ఉంటూ ముదిరాజుల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ లక్ష్మీ యాదగిరి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు కిషన్, ముదిరాజ్‌లు పోచయ్య, శ్రీహరి, ధన్ రాజ్, తిమ్మక్కపల్లి నర్సింలు, శేఖులు, రామంజం, యాదగిరి, నర్సింలు, గోపాల్ పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయ 16వ వార్షికోత్సవం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామ సమీపంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రధాన వార్షికోత్సవ వేడుకలు గౌడ సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి బోనాలు, నాగవెల్లి, ఎదురుగావులు, అమ్మవారికి ఏడంతరాల బోనం, ఎల్లమ్మను లందలో నుండి లేపుట వంటి కార్యక్రమాలు గౌడ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కానుగంటి రవి, ఆర్థిక శాఖ మెదక్ బాబు గౌడ్, సర్పంచ్ కొటారి అశోక్, ఎంపిటిసి మెతుకు శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడద్దని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మద్దుల్వాయి గ్రామపంచాయతీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని ఎంపీపీ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జ్యోతి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ అనురాధ కృష్ణ , వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నిజాంపేట

కల్లు గీత కార్మికులకు ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి ప్రమాద బీమాగా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం నూతన బస్టాండ్ సమీపంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు బీమా తరహాలో కల్లు గీతా కార్మికుల ప్రమాద బీమా అందించడం సంతోషకరమన్నారు. గౌడకులస్తులకు నిరంతరం శ్రమిస్తున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సీఎం కేసీఆర్‌కు నిజాంపేట గౌడ కులస్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,జీడి చిరంజీవి గౌడ్, తిరుమల గౌడ్, మల్లేశం గౌడ్, పర్శగౌడ్, యాద గౌడ్, వెల్దుర్తి నర్సగౌడ్ ,ప్రశాంత్ గౌడ్, భూమాగౌడ్, చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలకు అనూహ్య స్పందన

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-నర్సాపూర్

జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఇట్టి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని నారాయణపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని వైద్యులు నిర్వహిస్తున్న కంటి పరీక్ష తీరు రికార్డులను కళ్లద్దాలు పంపిణీ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాక కంటి పరీక్షలు చేసుకుంటున్నా వారిని పరామర్శించి కంటి పరీక్షల్లో మంచిగా చేస్తున్నారని దృష్టిలోపం ఉంటే కచ్చితంగా కళ్లద్దాలు పెట్టుకోవాలని లేకుంటే చూపు మందగించే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రతిరోజు లక్ష మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలని ప్రిస్క్రిప్షన్ వెంటనే ఆశా కార్యకర్తల చేత లబ్దిదారులకు పంపిణీ చేయాలని వైద్యాధికారులకు సూచించారు. నియోజకవర్గ శాసనసభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో 41 వైద్య బృందాల ద్వారా 68 రోజుల నుంచి కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాల్లో ఇప్పటివరకు 373 గ్రామపంచాయతీలో 65 వార్డులలో శిబిరాల నిర్వహించి 3,73,358 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 40, 853 మందికి రీడింగ్ అద్దాలను 33,045 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.. ప్రస్తుతం 25 గ్రామపంచాయతీలకు నాలుగు మున్సిపాలిటీ వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో రెండు లక్షల 90 వేల 836 మందికి ఎలాంటి దృష్టిలోపం లేదని నిర్ధారణ అయింది అని అన్నారు. జూన్ 15 వరకు ఈ కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని గర్భిణీ మహిళలకు ఆరోగ్యలక్ష్మి కింద ఒక పూట భోజనం పెడుతున్నామన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే క్రింద మొదటి విడతలో బుధ శనివారాల్లో అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువు పరీక్షించి తీవ్ర పోషక లోపం ఉన్న పిల్లలు వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉన్న పిల్లలను గుర్తించి గుడ్లు బాలామృతం అందిస్తున్నామన్నారు. వైద్యాధికారుల సహకారంతో గర్భిణీలో బాలింతలు చంటి పిల్లలు వ్యాధి నిరోధిక టీకాలు చేస్తున్నామని కలెక్టర్ రాజర్షి ష తెలిపారు. వైద్యులు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు సమన్వయంతో గర్భిణీలు పిల్లలు ఆరోగ్య విషయంలో అన్ని విధాల సౌకర్యాలు అందించేలా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షాతోపాటు జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ విజయనిర్మల, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, అంగన్వాడి సూపర్వైజర్లు పి హెచ్ సి డాక్టర్లు ఆశా వర్కర్లు ఉన్నారు.



క్వాలిటీ అధికారుల నిర్లక్ష్యం గోదాంల నుంచి కదలని బియ్యం

- ఇబ్బందులకు గురవుతున్న రైస్ మిల్లర్లులి
- రైస్ మిల్ వ్యాపారి పైడి శ్రీధర్ గుప్తా

నవతెలంగాణ-నర్సాపూర్

క్వాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల గోదాంలో పౌరసరఫరాలకు అనుసంధానించిన బియ్యం ములుగుతుండడంతో రైస్ మిల్లర్లు అయోమయానికి గురవుతున్నారని రైస్ మిల్లర్ వ్యాపారి పైడి శ్రీధర్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ మార్కెట్ యార్డులోని గోదాంలో నిల్వ ఉన్న బియ్యాన్ని ఆయన పరిశీలించారు. అంతేగాక బియ్యం లోడ్ తో వచ్చిన పది లారీలు క్వాలిటీ కంట్రోల్ తనిఖీ చేయకపోవడంతో, వారం రోజులుగా బయటనిలచి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్ వ్యాపారి, పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ, క్వాలిటీ కంట్రోల్ అధికారులు సకాలంలో రాక బియ్యాన్ని పరీక్ష చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో నర్సాపూర్ గోదాంలో సుమారు 50 లారీల బియ్యం ములుగుతున్నాయని, బియ్యం లోడ్‌తో వచ్చిన పది లారీలు క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరీక్ష చేయకుండా ఉండడంతో ఆ లారీలు వారం రోజులపాటు పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. దీంతో రైస్ మిల్లు వ్యాపారులు లోడ్ తీసుకొచ్చిన, లారీ డ్రైవర్ అయోమయానికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్, అకాల వర్షాలకు తడిసిన ముక్కిపోయిన బియ్యాన్ని కూడా కొనుగోలు చేస్తామనడం సంతోషకరమైన విషయమన్నారు. తడిసిన ముక్కిపోయిన ధాన్యం కొనడంతో రైస్ మిల్లర్ల నుంచి నాణ్యత గల బియ్యం, ఏ విధంగా వస్తాయని ఆయన అన్నారు. దీనితో క్వాలిటీ అధికారులు బియ్యాన్ని పరీక్ష చేయవలసిన అవసరం లేదన్నారు. క్వాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నందున, క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. గోదాంలో నిల్వ ఉండడం వల్ల బియ్యాన్ని పాస్ చేయకపోవడం, నెంబర్ ఇవ్వకపోవడం వల్ల, రైస్ మిల్లర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా క్వాలిటీ కంట్రోల్ అధికారులు సకాలంలో వచ్చి ,బియ్యాన్ని పరీక్ష చేసి పాస్ చేసి, గోదాంలో ఉన్న బియ్యాన్ని లారీల్లో లోడుతో ఉన్న బియ్యాన్ని వెంటనే పరీక్షలు చేసి పాస్ చేసి, నంబర్ ఇచ్చి పౌరసరఫరాల గోదాములకు తరలించాలని, పైడి శ్రీధర్ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు.



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- వీవోఏల సంఘం అధ్యక్షురాలు మంజుల

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఐకేపీలో వీవోఏలుగా విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏల సంఘం అధ్యక్షురాలు మంజుల డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ గత నెల 17 నుంచి వీవోఏలు సమ్మె బాట పట్టారు. నేటికి 16 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడంపై వీవోఏలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా బుదవారం సీఐటీయూ గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం వీవోఏలతో కలిసి ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం చేరుకుని తహశీల్దార్ భిక్షపతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ గత 16 రోజులుగా వీవోఏలు సమ్మె చేస్తున్నా వారిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వారికి పది లక్షల సాధారణ భీమాతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి సెర్ప్ ద్వార ఐడీ కార్డులను ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌లతో సంబంధం లేకుండా ప్రతి నెల వారి వ్యక్తి గత ఖాతాలలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనురాధ, కోశాధికారి దీప, ఉపాధ్యక్షులు జగన్, ఉపకార్యదర్శి నవనీత, మంజుల, అనసూయ, అమృత, సునంద, కల్పన, దేవి, పద్మ, లక్ష్మి, సంధ్య, గీత, సునిత, స్వాతి, మమత తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- ఉచితంగా హెల్మెట్ల పంపిణీ
- జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని కోలపల్లి పాత టోల్ ప్లాజా వద్ద 161 జాతీయ రహదారిపై క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా వాహనదారులకు ఎస్పీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు, మెదక్ జిల్లాలో సంవత్సరంలో రహదారి ప్రమాదాలలో 256 మంది మృతి చెందారని ఆమె వివరించారు. జిల్లాలో సంవత్సరానికి సుమారు 50 మంది హత్యకు గురవుతుండగా రహదారి ప్రమాదాలలో ఐదు వంతుల మంది ఎక్కువగా చనిపోతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనాలు నడిపేటప్పుడు ఇన్సూరెన్స్ లైసెన్స్ ఆర్‌సి ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. 161 జాతీయ రహదారిపై అండర్పాస్ రోడ్లను యూటర్న్ విషయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీనివల్ల ప్రమాదాలు బారిన పడిన వారి కుటుంబాలకు ఎంతగానో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు చాలన్లు వేయడం కేసులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఏఐ ఆర్‌ఈ విజయ్ రాజ్ అల్లాదుర్గం సిఐ జార్జ్ పేట అల్లాదుర్గం ఎస్‌ఐలు బాలరాజు ప్రవీణ్ రెడ్డిలు సూపర్వైజర్ మొయినుద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

చేగుంట నుంచి మక్కరాజుపేట మీదుగా గజ్వేల్ కు వెళ్లే రోడ్డు , ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి వెంకటేశ్వర హే చరిస్ పరిశ్రమ వరకు గుంతలు ఏర్పడి పూర్తిగా అధ్వానంగా తయారైన రోడ్డును సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సిద్ధం చేస్తున్నారు. బుధవారం దౌల్తాబాద్ వైపుగా వెళ్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, పర్యటనలో భాగంగా జెసిబితో నడుస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌కు సూచించారు. చేగుంట మండల కేంద్రం నుంచి 24 గంటలు వాహనాలు రాకపోకలు జరుగుతాయి. గజ్వేల్ వెళ్లే దారిలో కొన్ని సంవత్సరాల నుంచి గుంతల మయంగా మారిన రోడ్డుకు శాశ్వతం పరిష్కారం లభించింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు రోడ్డు కోసం ప్రత్యేక కృషి చేశారు. ఎట్టకేలకు రోడ్డు ప్రనులు ప్రారంభమయ్యాయి. చేగుంట మండల కేంద్రం నుంచి వెంకటేశ్వర హే చరిస్ పరిశ్రమ చౌరస్తా వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు, చౌరస్తా నుంచి గజ్వేల్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి, చేగుంట మండలం పరిసర ప్రాంతాల ప్రజలకు దశాబ్దాల కోరిక నెరవేరిందని ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రఘునందన్ పేర్కొన్నారు. ఆయన వెంట చేగుంట, దౌల్తాబాద్ మండలాల బిజెపి నాయకులు ఉన్నారు.

పంట నష్ట వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట నష్ట వివరాలను బుధవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు స్వాతి, మమతలు ఆయా గ్రామాలలో సేకరించారు. మండల పరిధిలోని వీరోజిపల్లి టింకటి రామోజీపల్లి జూకల్ ఉత్తులూర్ భుజారాన్ పల్లి తదితర గ్రామాలలో పంటలు నష్టపోయిన వివరాలను సేకరించి, అంచనా వేసి పంట నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని తెలిపారు. వీరోజు పల్లిలో వరి పంట బాగా దెబ్బతిన్నంతోపాటు పొలంలోని వడ్లగింజలు రాలిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు పేర్కొంటున్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-చేగుంట

పోచమ్మ తల్లి అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు అందరిని సంతోషంగా ఉంచి, పాడిపంటలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆలయ నిర్మాణ కర్తలు ఎర్రం సిద్ధి రాములు వనమాల, స్థానిక సర్పంచ్ కారింగుల సంతోష సిద్ది రెడ్డిలు అమ్మవారిని వేడుకున్నారు. ఉమ్మడి చేగుంట మండలం పోతాన్ పల్లీ గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, అభిషేకాలు పురోహితులు వేణుగోపాల శర్మ నరసింహమూర్తిలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా అమ్మవారి ఉత్సవాలలో భాగంగా దేవత పూజ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ స్థాపన, అభిషేకం, పూర్ణాహుతి ఆశీర్వచనం, అమ్మవారికి ఒడి బియ్యంతో పాటు, బోనాలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయానికి సహకరించిన దాతలకు ఆలయ ప్రాంగణం వద్ద సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ నిర్మాణ కర్తలు ఎర్రం సిద్ధ రాములు వనమాల, స్థానిక సర్పంచ్ సంతోష సిద్ది రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, వార్డు సభ్యులు నరేష్ గౌడ్, భూములింగం, కోటేష్, డీలర్ జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జగన్ గౌడ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నుంచి కేసీఆర్‌పై పోటీ

తూప్రాన్‌లోనే నివాసం
రక్షణ కల్పించాలంటూ పోలీసులకు దరఖాస్తు
ప్రజా యుద్ధనౌక గద్దర్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీకి దిగనున్నట్లు ప్రజా యుద్ధనౌక ప్రజాగాయకుడు గుమ్మడి విఠల్ అలియాస్ గద్దర్ పేర్కొన్నారు. ఇక నుంచి హైదరాబాద్‌లోని వెంకటాపురం నుంచి తూప్రాన్‌కు మకాంను మార్చనున్నట్టు తనకు రక్షణ కల్పించాలంటూ మంగళవారం తూప్రాన్ సీఐ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. గద్దర్ రాజకీయాలపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను మొదటి సారిగా తాను పుట్టిన స్వంత గ్రామం తూప్రాన్‌లో నివాసం ఏర్పాటు చేసుకోనున్నట్టు తెలిపారు. ఈ ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్‌పై పోటీకి దిగనున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకుగాను హైదరాబాద్‌లోని అల్వాల్ వెంకటాపురం నుంచి తన స్వంత గ్రామం తూప్రాన్‌కు మకాంను మార్చనున్నట్టు తెలిపారు. తన సోదరుడు నర్సింగరావ్ ఇంట్లోనే ఉండి రాజకీయ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. అందుకుగాను తూప్రాన్‌లో తనకు రక్షణ కల్పించే విధంగా సెక్యూరిటీని కల్పించాలంటూ తూప్రాన్ సీఐ శ్రీదర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఒక్కసారిగా గద్దర్ గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి దిగుతున్నట్టు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారిందనే చెప్పాలి. తన స్వంత గ్రామం తూప్రాన్‌లోనే గద్దర్ నివాసం ఉండనున్నట్టు చేసిన ప్రకటనతో తమ ముద్దుబిడ్డ గద్దర్ వస్తుండడంపై ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్

జిల్లాలో యాసంగి 2022-23 ధాన్యం కొనుగోలు రైస్ మిల్లు నందు ధాన్యం దిగుమతిపై బాయిల్డ్ రైస్ మిల్లర్లు జిల్లా ఏజెన్సీ ఉన్నతాధికారులతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో అకాల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యంగా మొదలవడం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ధాన్యం కొనుగోలును వెంటనే వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీలో ఆలస్యంపైన జిల్లా సహకార అధికారి ట్యాబ్ ఎంట్రిలో సమస్యలు అధిగమిస్తూ వేగవంతం చేయటంపైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల ధాన్యం వెనువెంటనే కొనుగోలు చేసి, ధాన్యం చెల్లింపులు చేయటం ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. రైస్ మిల్లుల యందు ధాన్యం దిగుమతికి ఉన్న అడ్డంకులను మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. బాయిల్డ్ మిల్లర్లు తమ వద్ద ఉన్న హమాలీ సంఖ్యను పెంచుకొని వచ్చిన లారీలను వెంటనే ఖాళీ చేసి పంపాలని ఆదేశాలు జారీ చేశారు. గౌరవ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలు ఆలస్యం అయ్యింది అని వెనువెంటనే కొనుగోలు కేంద్రాలు అన్ని ప్రారంభించి కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు వెంటనే లారీలు దిగుమతి చేసి కేంద్రాలకు ఆటంకం లేకుండా లారీలు తిప్పి పంపాలని సూచించారు. గౌరవ మిల్లర్ల అధ్యక్షులు మాట్లాడుతూ మిల్లర్ల సమస్యలను ప్రస్తావిస్తూ త్వరితగతిన బియ్యం డెలివరీ పూర్తి అయితేనే ధాన్యం దిగుమతికి స్థలం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వాటిని కేటాయిస్తే వెనువెంటనే నాణ్యమైన బియ్యం డెలివరీ చేయగలం అని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి కరుణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా మిల్లర్ల అధ్యక్షులు చంద్రపల్, బాయిల్డ్ మిల్లర్లు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, అభిషేకం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట (ఉమ్మడి) మండలం పోతాన్ పల్లి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా అమ్మవారి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. బుధవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, అభిషేకం పురోహితులచే ఘనంగా నిర్వహించారు. అలాగే దేవత పూజ, యంత్ర ప్రతిష్ట, తదుపరి పెద్దమ్మ తల్లి విగ్రహ స్థాపన అభిషేకం, పూర్ణాహుతి, దేవతకు బోనాలు తీశారు. గ్రామంలో ప్రజలు, పాడి, పంటలు, గ్రామమంత సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజుల సంఘం అధ్యక్షులు మూల సిద్ధిరాములు, మల్లేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, దుర్గం మల్లేశం, జోడు పోచయ్య, రవి, జోడు ముత్తయ్య, లక్ష్మణ్, కిష్టయ్య, రామంతపురం స్వామి, లింగ మల్లేశం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కథనాలకు ఆనందపడ్డ మైనంపల్లి వర్గీయులు

అంతా ఫేక్ అంటున్న పద్మాదేవేందర్ రెడ్డి వర్గీయులు
నువ్వా ? నేనా ?



నవతెలంగాణ- నిజాంపేట

ఒక ఛానల్‌లో వచ్చిన కథనాలకు మైనంపల్లి వర్గీయులు ఆనందం వ్యక్తం చేశారు. మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ టిక్కెట్టును మైనంపల్లి రోహిత్ రావుకి వస్తుందని వచ్చిన కథనాలకి పద్మాదేవేందర్ రెడ్డి వర్గీయులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మైనంపల్లి వర్గీయులు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం మైనంపల్లి వర్గీయులు మందు పార్టీ చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మైనంపల్లికి అండగా నిలిచిన వారు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారని నిజాంపేటలో చర్చించుకుంటున్నారు మైనంపల్లి రోహిత్ రావుకు టికెట్టు వచ్చినట్లయితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. రోహిత్ రావుకు టికెట్టు రానియెడల, పద్మా దేవేందర్ రెడ్డి ఓటమికి తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ కథనాన్ని నిజమైనట్లయితే పద్మాదేవేందర్ రెడ్డి వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందో వారు చర్చించుకుంటున్నారు. కథనం ఫేక్ న్యూస్ అని పద్మా దవేందర్ రెడ్డి వర్గీయులు తెలిపారు. 20 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి అనేక సేవలు చేస్తున్న పద్మ దేవేందర్ రెడ్డికి టికెట్ రాని యెడల పద్మా దేవేందర్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆమె వర్గీయులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మెదక్ నియోజకవర్గ టిక్కెట్ ఎవరిని వరిస్తుందో ఏమో అంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంపు శిక్షణ

నవతెలంగాణ-వెల్దుర్తి : సమ్మర్ క్యాంపులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 14 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బుధవారం తెలిపారు. కరాటే శిక్షణలో పాల్గొన దలచిన వారికి ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.



అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు



నవతెలంగాణ-తొగుట

అకాల వర్షాలతో ధాన్యం అరబెట్టుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ చిక్కుడు చంద్రం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని తుక్కాపూర్ గోదాం వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికందే సమయంలో వడగండ్ల, అకాల వర్షాలతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రైతులు పండించిన ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మానస, ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి, వార్డ్ సభ్యులు బోయిన బాలరాజు, బరెంకల భవాని రవి, సీఏ లింగాల భవాని, ఐకెపి సిబ్బంది, అమలు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం



- ఎంపీపీ సాయిలు ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణలు

నవతెలంగాణ-మిరుదొడ్డి: రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ సాయిలు ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఏఎంసి ఆవరణలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. తడిసిన ధాన్యానికి సైతం సాధారణ ధరతో ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ప్రతిపక్షాల నిరాధారమైన ఆరోపణలతో రైతులు ఇబ్బందులకు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాములు, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి లింగం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు నర్సింలు, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, భారాస మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు మల్లయ్య, వెంకటయ్య, శేఖర్ , స్వామి, రాధాకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట రెడ్డి
- ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి ఊతం పోస్తోందని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేణీ మహేశ్ అధ్వర్యంలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా పోతిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. దేశంలోని యువత ఉపాధి కోసం భగత్ సింగ్ రాజు యోజన చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి శ్రవణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్, ధర్మారెడ్డి, విజయ్, రవి, నరేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి కేసీఆర్

- గజ్వేల్ జెడ్పీటీసి పంగ మల్లేశం




నవతెలంగాణ -గజ్వేల్

కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గజ్వేల్ జెడ్పీటీసి పంగ మల్లేశం అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం పిడిచెడి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బందికి జీతాలు పెంచడంతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రస్తుతం ఉన్న జీతం మీద రూ.1000లు పెంచినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులతోపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పారిశుద్ధ సిబ్బందిపై కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి వారి జీవన ప్రమాణాలు గుర్తించి జీతభత్యాలు పెంచినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి 60 లక్షల మందికి వెయ్యి రూపాయల చొప్పున జీతం పెంచినట్లు ఆయన చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పంచాయతీ కార్మికులను పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్ప అశోక్, ఉప సర్పంచ్ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్, స్వామి, రాజు, సంతోష్, శివరాజ్, ప్రభాకర్, శేఖర్, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మండల రైతుబంధు కో ఆర్డినేటర్ పెర్యాల రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోహెడ



హుస్నాబాద్‌లో గురువారం నిర్వహించే బహిరంగ సభకు మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతున్నందున సభను విజయవంతం చేయాలని మండల రైతుబంధు కో ఆర్డినేటర్ పెర్యాల రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో మైదానంలో నిర్వహించనున్న సభకు మండలంలోని పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ లాంటి అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభిమానులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, రైతు సమన్వయ సమితి సభ్యులు, యువత నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గౌడన్నలకు భరోసా గీత బీమా

- టీజీస్ జిల్లా అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో రైతు బీమా అమలు చేస్తున్న తీరులోనే కల్లుగీత కార్మి కుల కోసం గీత బీమా ను అమలు చేయడం పట్ల తెలంగాణ గౌడ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పాపన్నగౌడ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కార్యదర్శి గడ్డమీది యాదగిరి గౌడ్, గీతా కార్మిక యూనియన్ అధ్యక్షుడు ముంద్రాతి రాజు గౌడ్, సంఘం నేతలు మంచిల్ల శ్రీనివాస్ గౌడ్, రామంచ మల్లేశం గౌడ్, గుర్రం బాలరాజు గౌడ్, బొల్గం అంజయ్య గౌడ్, గుర్రం మహేష్ గౌడ్, మంతూరి బాలకిషన్ గౌడ్, పుల్లూరి హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన వి.వి.ఆర్ సేవ సమితి సభ్యులు



నవతెలంగాణ-గజ్వేల్

రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో గజ్వేల్ మండలం బూరుగుపల్లి సర్పంచ్ విజయ్ వర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వి.వి.ఆర్ సేవాసమితి నాయకులు ప్రజ్ఞాపూర్ మన్నే వెంకటేష్ బృందం నిరుపేద కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కొత్తల్ల శ్రీనివాస్ నిరుపేద కుటుంబం, నలుగురు అడ పిల్లలు ఉండడంతో కుటుంబానికీ చాలా భారంగా మారిందన్నారు. ప్రమాదవశాత్తూ గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు. దాతలు ముందుకు వచ్చి కుటుంబాన్నీ ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొట శ్రీనివాస్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా యువసేన సభ్యులూ డాకని బిక్షపతి, సాయి బాబా ,యూనుస్, రామచంద్రం, దుర్గేశ్, పాండే ,సుమన్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో బుధవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని దళారీ వ్యవస్థను నమ్మకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకాల వర్షాలు ఉండడంతో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని రైతులు కూడా కొన్ని జాగ్రత్తలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లుపల్లి సర్పంచ్ జయశ్రీ రమేష్, బొగ్గులోని బండ సర్పంచ్ లతా మాధవి శంకర్ ,మిట్టపల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జేపీ యాదవ్ పాల్గొన్నారు.



నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దీపాయం పల్లి, శేరిపల్లి బందారం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాతలు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అన్నదాతలు విక్రయించాలని ఆయన సూచించారు.

రూ.2 లక్షల ఎల్‌ఓసిలను అందజేసిన వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్

కొండపాక మండలం గ్రామానికి చెందిన పి కరుణాకర్ గత కొన్ని రోజుల క్రితం కబడ్డీ ఆటలో ప్రమాదం వల్ల కాలు విరిగిందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో కరుకర్‌తో పాటు దు,ద్దెడ గ్రామానికి చెందిన కొమ్ము యాదగిరి గత కొన్ని రోజులతో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారన్నారు. ఇద్దరికీ ఆర్థిక ఇబ్బందులు ఉండడం వలన చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో విషయాన్ని దృష్టికి దుద్దెడ సర్పంచ్ మహాదేవ్ గౌడ్ చెప్పారని ఆయన తెలిపారు. ఇద్దరికీ లక్ష చొప్పున సీఎం సహాయ నిధి చెక్కును అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు ఉమర్ , అహ్మద్, స్వామి తదితరులున్నారు.

నానో ఎరువులతో రైతులకు ప్రయోజనం

- ఇఫ్కో జిల్లా మెనేజర్ చంద్రబాబునాయుడు

నవతెలంగాణ-బెజ్జంకి

నానో ఎరువులను వినియోగించడం వలన రైతులకు ఆర్థిక భారం తగ్గి పంటల దిగుబడులు పెరిగి మంచి ప్రయోజనం చేకూరుతుందని ఇఫ్కో కంపెనీ జిల్లా మెనేజర్ చంద్రబాబు నాయుడు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో వచ్చిన నానో యూరియా విదంగా నానో డీఏపీని ఇఫ్కో తీసుకువచ్చినట్లు తెలిపారు. దీని వలన పంటల పోషక నాణ్యత, ఉత్పాదకతను పెరుగుతుందని తెలిపారు. ప్రతిభావవంతంగా పని చేసే నానో డీఏపీ పర్యావరణంపై భారీ సానుకూలతను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. బస్తా డీఏపీ ధర రూ.1350 ఉండగా అర లీటర్ డీఏపి ధర రూ. 600 లభిస్తుందని తెలిపారు. రైతులు నానో యూరియా, డీఏపీలను వినియోగించి డ్రోన్ల ద్వార పిచికారీ చేసుకుంటే ఆర్థిక ప్రయోజనంతో పాటు దిగుబడి పెరుగుతుందని వివరించారు.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సబ్బుబిళ్ల మీద పాత్రికేయులు వాడే కలం, మైకు, చరవాని చిత్రాలను చిత్రించి విలేకరులకు అంకితమిచ్చారు బుధవారం గజ్వేల్ పట్టణానికి చెందిన కళారత్న రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ సమస్యలను వెలికి తీయడంలో, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తూ మంచిని పంచుతూ చెడును తుంచుతూ ప్రజలకు అందుబాటులో ఉండే వారే జర్నలిస్టులు అన్నారు.

ఉప్పరపల్లిలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



- పత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పల్లెల్లో తెలంగాణ సంస్కృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. గంగమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోచ్చ బీజేపీ అధ్యక్షుడు మంకిడి స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్, మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్, ముత్యాల శ్రీనివాస్, రామ గౌని నర్సాగౌడ్, బండి రాజు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు రమేష్, పెద్ద మల్లయ్య, స్వామి,బాల్ నర్సయ్య, సత్తయ్య, బాల కిషన్, ఎల్లయ్య, మల్లేష్, బాల పోచయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలని వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో నివసించే నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు బుధవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్, ఇన్చార్జి ఆర్డీఓ ఫైజల్ హైమద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకే ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయలేదని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతిమయంగా మారిందన్నారు. మంత్రి కేటీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రారంభోత్సవం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, స్వప్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో ఘనంగా పోచమ్మ బోనాలు



- మొక్కులు సమర్పించిన ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో బోద్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో బుధవారం గ్రామస్తులు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరవగా గ్రామస్తులు డప్పుచప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రసమయి ప్రత్యేక మొక్కులు సమర్పించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ దేవ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఎమ్మెల్యే రసమయిని శాలువా కప్పి సన్మానించారు. మండలంలోని బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన దేవి రవీందర్

నవతెలంగాణ కొండపాక



కు కు నూరు పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త సాయి కుటుంబానికి చెందిన వ్యక్తి భోగి గోపయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రోజున వారి కుటుంబాన్ని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు చరణ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్ణాకర్ నవీన్ ప్రశాంత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ జెండా గద్దె నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి



- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కాంచిట్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ జెండా గద్దె ఏర్పాటు చేయడం కోసం అనుమతి ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సంపత్‌కు వినతిపత్రం అందించినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సందర్భంగా కాంచిట్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు రోడ్డుపై జెండా గద్దె నిర్మించారన్నారు. తమ పార్టీ జెండా గద్దె నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. మున్సిపల్ అధికారులు అనుమతి ఇచ్చినా ఇవ్వకున్నా గద్దె నిర్మించి తీరుతామన్నారు. తమకు అనుమతి ఇవ్వకుంటే బీఆర్ఎస్ పార్టీ గద్దె కూడా తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయసుద్దిన్, మైనార్టీ పట్టణ ఉప ఆదక్షలు ఫాయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భూనీళా సమేత వరదరాజస్వామి కల్యాణం

- తిలకించి పులకించిన వరదరాజపూర్ భక్తజనం

నవతెలంగాణ-మర్కుక్

శ్రీ శ్రీ శ్రీ భూనీళా సమేత వరదరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భూనీళా సమేత వరదరాజుల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామంలోని పురాతన ఆలయం రెండో కంచిగా విరాజిల్లుతున్న వరదరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీశ్రీశ్రీ భూనీళా సమేత వరదరాజుల కల్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తుల నిరాజనాలతో ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం అంబరాన్నింటింది. అంతకుముందు గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ మండల కో, ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో అశ్వవాహన పల్లకిపై ఏదుర్కోలు ఆలయం నుంచి కళ్యాణ మండపానికి భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా దేవతామూర్తుల పట్టు వస్త్రాలు తలంబ్రాల బియ్యం కట్న కానుకలు తీసుకొచ్చి స్వామి దంపతులకు సమర్పించారు. కళ్యాణ ఘట్టం అనంతరం కళ్యాణ మహోత్సవానికి హాజరైన వరదరాజస్వామి భక్తులకు మంగమ్మ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. గురువారం బలిహరణ శేష వాహనం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు శుక్రవారం కంచి గరుడ సేవ, ఆదివారం దివ్య విమాన రథోత్సవం హనుమాన్ భక్తుల ఆటపాటలతో అట్టహాసంగా జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ మండల కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఆలయ పురోహితులు వర్ధాచారి, గోపాల చారి, పురుషోత్తమ చారి, నర్సింలు, బాబి, గ్రామ పెద్దలు గ్రామస్థులు, తదితరులున్నారు.



అధికారులు సమన్వయంతో పని చేయాలి



నవతెలంగాణ-తొగుట

రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్యలు సూచించారు. బుధవారం మండలంలోని గుడికందుల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య, అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 17 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో 12, సొసైటీ ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్నామన్నారు. వడగండ్ల, అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ చివరి ధాన్యం గింజ వరకు సేకరిస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. రైతు బలపడుతున్న సమయంలో వడగండ్ల వర్షం రైతుకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సూచన మేరకు గుడి కందుల గ్రామంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం మండలంలోని గుడికందుల, వరదరాజు పల్లి, గోవర్ధనగిరి గ్రామాలలో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంట నష్టంపై అధికారులు సర్వే నిర్వహిస్తారని, నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి, వార్డు సభ్యులు పరశురాములు, నాయకులు చింత బైరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవో విడుదల పట్ల హెల్త్ అసిస్టెంట్ల హర్షం



నవతెలంగాణ-సిద్దిపేట

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల వివిధ జిల్లాలకు చెందిన హెల్త్ అసిస్టెంట్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నూతన సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి సంతకం చేశారని, ఆ విషయం మీద బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావును క్యాంపు కార్యాలయంలో కలిసి గుర్తు చేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన అతి కొద్ది నిమిషాల్లోనే హెల్త్ అసిస్టెంట్ల రెగ్యులర్‌కు సంబంధించిన జీవో నెంబర్ 51 రిలీజ్ చేసినట్టు తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా చేసిన పోరాటం నేడు ఫలించిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాగేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రావుల శ్యాం ప్రసాద్, రాజు, పరమేశ్వర్, కరీంనగర్ జిల్లా నుంచి ప్రదీప్, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, జగిత్యాల నుంచి మహేందర్, సత్యనారాయణ, వరంగల్ జిల్లా నుంచి వెంకటస్వామి, శ్యామ్, సంతోష్, సురేష్, జనార్ధన్, సిరిసిల్ల నుంచి రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్

రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అంతకుముందు గజ్వేల్ మండలం అహ్మదీపూర్, సింగాటం, గజ్వేల్, గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. రైతుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అన్నారు. దళారుల బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గడ ప్రతేకాధికారి ముత్యం రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకట్ గౌడ్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, రైతుబంధు అధ్యక్షులు రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీ ఉద్దీన్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మార్కెట్ సెక్రెటరీ జాన్వెస్లీ, ఏవో నాగరాజు, ఏపీఎం యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మధు, పట్టణ అధ్యక్షులు నవాజ్, వివిధ కమిటీల డైరెక్టర్స్ మతిన్, భాస్కర్ రెడ్డి, మల్లేశం, ప్రవీణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, బుచ్చిరెడ్డి, సాయిరెడ్డి, భూమయ్య, అధికారులు, మహిళ సంఘం వారు, రైతులు పాల్గొన్నారు..

అవసరమైనప్పుడు అందరం ఒకటే ?

- బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ నాయకులలో వెల్లువెతుకుతున్న నిరసనలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాజకీయంగా వేరు కావచ్చు కానీ మాకు అవసరం అయినప్పుడు అందరం ఒకటేనని నిరూపించుకున్నారు. పలు పార్టీల నాయకులు ఇటీవల హుస్నాబాద్‌లో జరిగిన పెద్దబడి వజ్రోత్సవాల కార్యక్రమంలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ , సీపీఐ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి వెళ్లి ఒకే చోట భోజనం చేయడం గంటపాటు రహస్య సమావేశం నిర్వహించడం పట్ల అయా పార్టీల కార్యకర్తలు నుంచి నిరసన వెల్లువెత్తుతున్నాయి. జనం ముందు ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ ఉండే నాయకులు మేము వేరు వేరు కాదు అవసరమైనప్పుడు ఒకటిగా ఉంటాం అనే మెసేజ్‌ని జనానికి ఇచ్చారు. మే ఒకటో తేదీన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎమ్మెల్సీ రమణ,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కలిసి భోజనం చేయడం చాలాసేపు సమావేశమవడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. నేతలంతా కలిసి భోజనం చేసే ఫోటోలు బయటకు రావడంతో వీటిని చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కొంతమంది నేతలు వాట్సప్ గ్రూపులలో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు పోస్టులు పెడుతున్నారు. ఏదిఏమైనా బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు కలిసి భోజనం చేయడం ప్రజల్లో ఆసక్తికరంగా మారింది.

వరదరాజుల స్వామిని దర్శించుకున్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వరదరాజపూర్ గ్రామంలోని ప్రాచీన కాలం నాటి వరదరాజుల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భూనీళా సమేత వరదరాజుల స్వామి కల్యాణోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం మర్కుక్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రయాదవ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్ , గ్రామ ముదిరాజ్ నాయకులు నర్సింలు, ఆలయ పూజారులు వర్ధాచారి, గోపాల చారి, పురుషోత్తమ చారి ఉన్నారు.

నేటినుంచి ఆర్ అండ్ ఆర్ ఏటీగడ్డ కిష్టాపూర్‌లో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట

ఏటీగడ్డ కిష్టాపూర్ గ్రామంలో గురువారం నుండి కంటి వెలుగు ప్రారంభమవుతుందని వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ ముంపు గ్రామం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటీగడ్డ కిష్టాపూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభమవుతుందని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ఉన్నత పాఠశాలలో కంటి వెలు గు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు,గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా జైన్ వేర్ హౌజింగ్ చైర్మెన్ కల్లెపు నవీన్‌రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

జైన్ వేర్ హౌజింగ్ చైర్మెన్ కల్లెపు నవీన్ రావు జన్మదిన వేడుకలను మండల పరిధిలోని చేబర్తి శివారులో గల వేర్ హౌజింగ్ ల వద్ద అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, వేర్ హౌజింగ్ నిర్వహకులు సిహెచ్.రాజేశ్వరరావు(రాజు రావు) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పూల గుచ్చాన్ని అందజేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు ముద్రాతి బాల్ రెడ్డి, కుమ్మరి కనకయ్య, రాముగౌడ్,గడీల రాంచంద్రం,కర్ణాకర్, అంజనేయులు, శ్రీధర్ రెడ్డి,రాము గౌడ్, లింగని నాగరాజు, శ్రీను, వెంకటేష్, తదితరులున్నారు

పుస్తె మట్టెల పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

మాంచాల లత-ప్రవీణ్ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన రవళి వివాహ సందర్భంగా పుస్తె, మట్టెలు, చీర బహుకరించామని, తడ్కమడ్ల శ్రీలేఖ- శ్రీనివాస్‌ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో మున్సిపల్ గోశాలలో, వైశ్య భవనం గోశాలలో గోసేవ చేశామని క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, ఇల్లెందుల నాగేందర్, చీకోటి కృష్ణమూర్తి, మురంశెట్టి శివకుమార్, గందె శ్రీనివాస్, పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ- మర్కుక్

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన చేబర్తి స్వరూప-లక్ష్మణ్ కూతురు వివాహం బుధవారం గ్రామంలో గల ఉమామహేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, అంగడికిష్టాపూర్ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసి గోలి నరేందర్ నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అంగడికిష్టాపూర్ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు ముద్రాతి బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి కనకయ్య, రాముగౌడ్,గడీల రాంచంద్రం,కర్ణాకర్, అంజనేయులు,శ్రీధర్ రెడ్డి,రాము గౌడ్, లింగని నాగరాజు, నాయకులు కుమ్మరి కనకయ్య తదితరులున్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి ప్రభుత్వ ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారని అన్నారు. వడగండ్లు, ఈదురుగాలులతో పంటలు నీట మునిగాయి కోతకు వచ్చిన పంటలను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. డి.ఎస్.ఓ ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి బానోతు తిరుపతి నాయక్, ఓ పి డిఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాజుల జయరాములు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే సేకరిస్తుంది

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ కొండపాక

అకాలంగా కురుస్తున్న వర్షాల వల్ల చేతికొచ్చిన వరిపంట తడిసిపోతున్న నేపథ్యంలో రైతన్నలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు గింజ కూడా మిగలకుండా సేకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, సివిల్ సప్లై, డీఆర్డీఏ, రైస్ మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు , మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రాబోయే మూడు రోజులు ఏ రైతు వరికోత కోయరాదని, జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయ్యాలన్నారు. ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన మూడు రోజుల్లోగా సేకరణ పూర్తి చేయాలి. మిల్లర్లు ధాన్యాన్ని మిల్లులలో ఎలాంటి జాప్యం చేయకుండా దించుకోవాలి. లారిలను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలి. అందరు అధికారులు క్షేత్ర స్థాయిలో ఐకెపి సెంటర్ లను పర్యవేక్షణ చేసి ఎలాంటి అవరోధాలు ఎదురైన తక్షణమే పరిష్కరించుకుని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కోనుగోను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా కోనుగోలు ప్రారంభించని ఐకెపి సెంటర్లు త్వరగా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించాలి. సివిల్ సప్లై అధికారులు, ఆర్డీవోలు, డిఆర్డిఓ రోజువారి ధాన్యం సేకరణ మరియు మిల్లులకు తరలించడం పర్యవేక్షించాలి. తహసీల్దార్లు, ఐకెపి ఏపీఎంలు వారి మండలంలో విధిగా ప్రతిరోజు సెంటర్లు మరియు మిల్‌లను సందర్శించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా



చూడాలని ఆదేశించారు.పంట కాలాన్ని ఒక నెల రోజులు ముందుగా వేసుకునేలా అన్నీ రైతు వేదికలలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో సమావేశాలు పెట్టించి రైతులకు అవగాహన కల్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు అనంతరెడ్డి, విజయేందర్ రెడ్డి, డిసిఎస్ఓ బ్రహ్మారావు. డిఎం సివిల్ సప్లై కార్పొరేషన్ హరిష్, డిఆర్డిఏ పిడి చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి

కొత్తూరులో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

నవతెలంగాణ ములుగు

చదువుతోపాటు రాజకీయంగా అన్ని రంగాల్లో దళితులు చైతన్యవంతులు కావాలని అప్పుడే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు బుధవారం ములుగు మండలం కొత్తూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు దళితులందరిలో చైతన్యం తీసుకురావడానికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు దేశంలో ఎక్కడ లేనివిధంగా సీఎం కేసీఆర్ భారతరత్న అంబేద్కర్ కు సమూచిత గౌరవం ఇచ్చారన్నారు కొత్తగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హైదరాబాదులో 125 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు ప్రభుత్వం ఇస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరి చేస్తున్నట్లు ప్రకటించారు అనంతరం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరికి అవసరమయ్యే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ ,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బటు అంజిరెడ్డి ,బారాస రాష్ట్ర యువ నేత మహమ్మద్ జుబేర్ భాష, ఎంపీపీ ఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్



వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ ,ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి జెడ్ పి టి సి సభ్యులు అర్జున్ గౌడ్, సురేష్ గౌడ్ ,ఎంపీటీసీ సభ్యులు లింగారెడ్డి ,బూరం పోచమ్మ ,గణేష్ యాదవ్, రాజేందర్ రెడ్డి, సర్పంచులు బాల మల్లేష్, బాలకృష్ణ దళిత సంఘాల నాయకులు నల్ల శ్రీనివాస్, వీరేశం, నర్సింగరావు ,స్వామి ,శేఖర్ మహేష్ ,బాబు, అర్జున్ మండల యాదవ సంఘం నాయకులు ఐలయ్య యాదవ్ ,వెంకటేష్ యాదవ్ ,చంద్రం యాదవ్ ,మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగని రవి, ఉప సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్ ,కుమార్ పెంటయ్య ,ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

అన్నదాతల సంక్షేమమే కేసీఆర్ సర్కారు ధ్యేయం

ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సర్కార్ పనిచేస్తుందని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు.బుధవారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట,రఘోత్తంపల్లి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,సర్పంచ్లు చింతల పద్మ ప్రభాకర్,రెడ్డి దేవి రెడ్డి,ఎంపీటీసీలు సంగెపు శోభ స్వామి,పోలబోయిన లక్ష్మినారా గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ జి.బాలరాజు లతో కలిసి ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ప్రారంభించారు.అంతకుముందు దుబ్బాక మండల పరిధిలోని పోతారం,శిలాజీ నగర్,గంభీర్ పూర్,వెంకటగిరి తండా,గోసాన్ పల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్లు, ఎంపీటీసీలతో కలిసి ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో వరి ధాన్యం నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారని విచారం వ్యక్తం



చేశారు.సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి కనుకే సాధారణ ధాన్యానికి చెల్లించే మద్దతు ధరనే తడిసిన ధాన్యానికి చెల్లిస్తామని ప్రకటించాడన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు.ఏవో ఎం.ప్రవీణ్ కుమార్,ఏపిఎం దాకయ్య,ఎంపీ ఓ నరేందర్ రెడ్డి,సిఏలు,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,రైతులు,పలువురు పాల్గొన్నారు..

జవాన్ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేసిన ఎంపీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఇటీవలే మరణించిన దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ బొంగరం మహేందర్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల చెక్కును జవాన్ కుటుంబ సభ్యులకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జవాన్ మహేందర్ రెడ్డి మరణించిన విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ నిధులనుండి రూ.5 లక్షల చెక్కును మంజూరు చేశాడన్నారు.జవాన్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎంపీ వెంట ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,సర్పంచ్ తౌడ శ్రీనివాస్,ఎంపిటిసి ఎల్.రామిరెడ్డి,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,నాయకులు సంగం



ప్రభాకర్,ఇస్మాయిల్ పలువురున్నారు.

కూతురు వివాహానికి స్నేహితుల అసరా



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన చేబర్తి స్వరూప-లక్ష్మణ్ కూతురు వివాహం బుధవారం ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్‌లో వివాహం నిర్వహించారు. వివాహ వేడుకలకు 1995-96 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి రూ.22 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుద్దెడ నర్సింలు గౌడ్, యాదగిరి చేబర్తి, స్వర్గం హరికృష్ణ, గంద్ర నరేందర్, కుడుదుల రమేష్ తదితరులున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-నంగునూరు

అక్కెనపల్లి పెద్ద వాగు నుంచి ఎడతెరిపి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు బుధవారం అక్కెనపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా నంగునూరు తహసీల్దార్ కార్యాలయం వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు గోనెపల్లి సిద్దేశ్వర్ గౌడ్ తదితరులు మాట్లాడారు. రాజగోపాల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పలు మార్ల చెప్పిన స్పందించడం లేదన్నారు. జిల్లా రెవిన్యూ అధికారులను పంపించి ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై మంత్రికి ఫిర్యాదు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు చౌడుచెరువులో అక్రమ ఇంటి నిర్మాణాలపై ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు నంగునూరు గ్రామ ముదిరాజ్, మత్స్యకారులు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలో నీటి వనరులతో చెరువులలో 380 కుటుంబాల మత్స్యకారులు చేపలు పిల్లలు పోసుకొని మత్స్యకారుల వారసత్వంగా జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఈ మధ్యనే తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని చౌడు చెరువు శిఖం భూముల్లో కొందరు అక్రమ నిర్మాణాల కోసం పాత ఎంపీడీవో ఆఫీసు మట్టిని తరలించి చెరువును పూడ్చి వేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగింజను ప్రభుత్వం కొంటుంది



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, రాఘవపూర్, పెద్దలింగారెడ్డిపల్లి, రావురూకుల, రాంపూర్ గ్రామాలలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచ్ లు పల్లె నరేష్ గౌడ్, ఏర్వ రమేష్, తౌటి ఉదయశ్రీ తిరుపతి, నీరటి కవితా రవీందర్, బిక్షపతి, రైతుబంధు మండల సమితి అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏఈవో గీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో 50 వేల మందితో బహిరంగ సభ

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ఈ నెల 5న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన చేస్తారని, 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో ప్రారంభోత్సవ, శంకుస్థాపన, హెలిప్యాడ్, సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ రూ.2 కోట్ల 25 లక్షలతో నిర్మించిన గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రూ 2 కోట్లతో నిర్మించిన టీచర్ ట్రైనింగ్ సెంటర్, రూ.10 లక్షలతో నిర్మించిన బస్తీ దావఖాన, రూ 16కోట్ల 46 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,రూ 1కోటి 20 లక్షలతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, రూ 1కోటి తో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ప్రారంభిస్తారన్నారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎల్లమ్మ చెరువు సుందరికరుణ పనులను, రూ 2 కోట్ల రూపాయలతో దోబీ ఘాట్, రూ 2 కోట్ల 50 లక్షలతో హుస్నాబాద్ బిటి రోడ్డు హుస్నాబాద్ సబ్ స్టేషన్ నుండి మహమ్మదాపూర్ వరకు, హుస్నాబాద్ సబ్ స్టేషన్ నుండి కస్తూర్బా స్కూల్ వరకు పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం హుస్నాబాద్ డిపో గ్రౌండ్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొంటారని



అన్నారు.మంత్రి కేటీఆర్ సభకు భారీ జన సమీకరణ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీ లు లకావత్ మానస సుభాష్, మాలోతి లక్ష్మి బీలు నాయక్ , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వంగ వెంకట్రామిరెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, యాస శ్రీనివాస్, బి ఆర్ ఎస్ వి స్టేట్ అధ్యక్షుడు పరశురాములు , మ్యక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవ తెలంగాణ కొమురవెల్లి

అకాల వర్షాలతో సతమతమవుతున్న రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి అయినాపూర్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు ఆగమవుతున్నారని కొనుగోలు ప్రారంభించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వడ్లు మొలకెత్తుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఓట్ల కోసం వాడుకొని గద్దెనెక్కిన తర్వాత వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో సెంటర్లను ప్రారంభించి వదిలేసారని కొనుగోళ్లు ప్రారంభించకుండా కాలయాపన చేస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



ఉపాధ్యక్షులు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, వుల్లంపల్లి సాయిలు, సుక్క ఎల్లయ్య, నరసవ్వ, చెక్క ఉప్పలయ్య, ఆరుట్ల దయానంద్, అక్కం మల్లయ్య, ఏర్పుల యాదయ్య, తేలు మల్లేశం, చెక్క బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ రాయపోల్ : పారిశుధ్య కార్మికులకు అదనంగా వెయ్యి రూపాయల వేతనం పెంచినందుకు రాయపోల్ మండల కేంద్రం, మంగిస్ పల్లి గ్రామాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామ స్వరాజ్యం సాధించాలని వినూత్న పథకాలను ప్రవేశపెట్టి గ్రామాలలో అభివృద్ధికి బాటలు వేశారు. దానిలో భాగంగానే ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లను కేటాయించి గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి పారిశుధ్య కార్మికులను నియామకాలు చేపట్టి, గ్రామాల్లో చెత్త సేకరణ చేస్తున్నారు. వారికి నెలకు 8,500 వేతనం చెల్లిస్తున్నారు. వారు చేసే పనిని గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ అదనంగా పారిశుధ్య కార్మికులకు 1000 రూపాయలు పెంచడం జరిగింది. దీనికి కృతజ్ఞతగా పారిశుద్ధ కార్మికులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు భరత్, ఎల్లయ్య, నరసయ్య, లక్ష్మీ, ఎల్లవ్వ, నరసయ్య, రాజు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు సందీప్ రెడ్డి, ప్రసాద్, షాదుల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్ : కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గజ్వేల్ జెడ్పీటీసీ పంగ మల్లేశం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బందికి జీతాలు పెంచడంతో బుధవారం గజ్వేల్ మండలం పిడిచెడి గ్రామంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రస్తుతం ఉన్న జీతం మీద రూ.వెయ్యి పెంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్ప అశోక్, ఉప సర్పంచ్ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్, స్వామి, రాజు, సంతోష్, శివరాజ్, ప్రభాకర్, శేఖర్, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, 10, 11 వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,డైరెక్టర్ గజబిన్కార్ బాలరాజు లతో కలిసి ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కమిషనర్ పాతూరి గణేష రెడ్డి,మెప్మా సి ఓ రేణుక, లచ్చపేట వార్డు ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బత్తుల స్వామి లతో కలిసి ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. రైతులు అధైర్య పడవద్దని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కేసీఆర్ సర్కార్ కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మెప్మా సీఓ రేణుక పాల్గొన్నారు.